నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే : డిప్యూటీ కమిషనర్ గొడిశాల



నవతెలంగాణ-వరంగల్

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కాజీపేట డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో గురువారం జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కృషి చేస్తూ మహిళలు, అణగారినకులాల ప్రజలకు విద్యను అందించారన్నారు. ఆయన స్ఫూర్తి అనేక రంగాలకు విస్తరించిం దన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, జేఏసీ ప్రతినిధులు పి గౌరీ శంకర్, ఏల్పుల ధర్మరాజు, గోల్కొండ శ్రీనివాస్, బొట్ల రమేష్, రాజారపు భా స్కర్, బాకం సంతోష్, రావుల ఆనంద్, డ్రైవర్ల సంఘం నాయకులు మేకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. 14 వ డివిజన్ కారల్‌మార్క్స్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త గంగారపు బాబుపై ఇటీవల కొందరు వ్యక్తులు దాడిచేయగా గురువారం ఎమ్మెల్యే నాగరాజు బాధితుడు బాబును పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం అదేకాలనీకి చెందిన సూర సతీష్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అన్నివిధాల ఆదుకుంటామని సతీష్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాల్‌మార్క్స్ కాలనీవాసులు తాముఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

మాటకుంటకు మరమ్మతులు చేసి ఆయకట్టును పెంచాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురంలో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంతో మాటకుంటకు మరమ్మతులు చేసి ఆయకట్టును పెంచేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. నైజాంకాలం నుండి మాటకుంట ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో పిచ్చి చెట్లు, తుమ్మ చెట్లు, జమ్ము ఇతరత్రా మొక్కలు పెరిగి నీరువృథాగా పోతుందని తూము లేకపోవడం వలన పైనుంచి వచ్చే వరద నీరు వాగులో కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమాల్‌పురం గ్రామానికి ఈ కుంటే జీవనా ధారమని దీనికింద సుమారు 150 ఎకరాల ఆయకట్టు ఉండగా నీటి నిల్వ లేక పోవడంతో రైతులకు వరి పంటలు పండించే అదృష్టం వీరికి దక్కలేదు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇందులో ఉన్న చెట్లను, మట్టిని తొలగించి రెండు తూములకు షెటర్లు బిగించి, కట్టకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. ఆయకట్టును పెంచాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి మాకు తగిన న్యాయం చేయాలని జమాల్‌పురం ప్రజలు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న కంకి దగ్ధం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని తిమ్మరాయిని పహాడ్‌లో అగ్నిప్రమాదంలో ముగ్గురు రైతులకు చెందిన మొక్కజొన్న కంకి దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నాగోత్ గౌరీశౌరి, కొండవీటి ఆరోగ్యం , నాగోత్ కిరణ్ అనే రైతులకు చెందిన 5 ఎకరాల మొక్కజొన్న చేనులో కంకిని నాలుగు రోజుల క్రితమే విరిచి చేనులో కుప్పలుగా ఉంచారు. ఈ క్రమంలో గురువారం బాధితుల పంటక్షేత్రం సమీపంలోని ఓ రైతు తన చెలకను సాగుకుసన్నద్ధం చేసే క్రమంలో చెత్తాచెదారం పోగు చేసి నిప్పంటించాడు. దీంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి చేనుమొత్తం వ్యాపించి మొక్కజొన్న కంకులు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. లక్షలాది రూపాయలు అప్పులు చేసి కష్టపడి పండించిన పంట రైతుల కళ్ళముందే దగ్ధం కావడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ప్రమాదంలో రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ



నవతెలంగాణ-ఖానాపురం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం స్థానిక సీఐ రఘుపతి ఆధ్వర్యంలో దుగ్గొండి సిఐ రాజగోపాలరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులతో, గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎటువంటి అవాంఛనీయ ఘటనకు పాల్పడకుండా సహకరించి మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆయన వెంట కానిస్టేబుల్ సుమన్, రవీందర్ లతో పాటు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే బీజేపీని ఓడించాలి

- బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మానవ హక్కుల ఉల్లంఘన
- వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఒంటరి చేయాలి
- వామపక్షాల సదస్సులో సీపీఎం నాయకులు బొట్ల చక్రపాణి, చుక్కయ్య





నవతెలంగాణ-హన్మకొండ

దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలన్నా, రాజ్యాంగం రక్షించబడాలన్నా రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి తీరాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్యలు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో జిల్లాలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు' నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సీపీఎం ఎంసీపీఐయు, ఆర్ఎస్పీ, న్యూ డెమోక్రసీ నాయకులు కే.శివాజీ, బాలరాజు తదితరులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా బొట్ల చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ఎన్నికల్లో బీజేపీ అనేక కల్లబొల్లికథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని నల్లధనం తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో లక్షల రూపాయలు వేస్తామని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన నిత్యావసర ధరలను తగ్గిస్తామని అనేక తదితర వాగ్దానాలు చేసి తీరా అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో నల్లధనం తేవడం దేవుడెరుగు లలిత్ మోడీ, విజయ్‌మాల్యా లాంటివారిని పెంచి పోషిస్తూ కేవలం సంపన్న వర్గాలైన అదానీ, అంబానీలకు దోచిపెడుతూ సంపన్న వర్గాలకు లబ్ది చేకూరేలా విలాసవస్తువుల ధరలు తగ్గిస్తూ పేదవారు వినియోగించే నిత్యావసర వస్తువులైన గ్యాస్, వంటనూనెల ధరలు పెంచుతూ పేదవారి నడ్డి విరుస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. మనం కనీస వేతనం రూ. 26వేలు ఉండాలని పోరాటాలు చేస్తుంటే కేవలం రూ.11 వేలు మాత్రమే చాలునని మోడీ తాపత్రయ పడుతున్నాడని 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి కనీసం 70 లక్షలు కూడా ఇవ్వలేదని పేదవారికి న్యాయం జరగాలంటే ఖచ్చితంగా బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

ఒకే దేశం, ఒకే పన్ను అంటే మనం సంకలు గుద్దుకున్నామని తీరా ఇప్పుడు ఒకేదేశం, ఒకే మతం అనే నినాదంతో దేశాన్ని హిందుత్వ దేశంగా మార్చడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. మోడీ అంటే జూటా అని ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య, వైద్యంపై మోడీ పెత్తనం ఎందుకో అర్థం కావటం లేదని సీబీఐ, ఈడీ లాంటి రాజ్యాంగ సంస్థలను తమ పెంపుడు కుక్కలుగా మలుచుకొని వారిని ఎదిరించిన వారిపై ఉసిగొల్పుతున్నారన్నారు. లిక్కర్ స్కామ్‌లో మొదటి ముద్దాయి అయిన శరత్ చంద్రారెడ్డి రూ.55 కోట్లు ఇవ్వగానే అతనికి బెయిల్ ఇచ్చి పునీతున్ని చేసిందని కానీ బీజేపీకి ఎదురు తిరిగిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైల్లో వేసిందన్నారు. మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీసం సమావేశాలు నిర్వహించుకోవడానికి కూడా అవకాశం ఉండదని ఖచ్చితంగా మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

మతాలు, కులాల మధ్యన చిచ్చుపెట్టి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని ఎర్రజెండాలన్ని ఒక్కటై బీజేపీని ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని, దేశాన్ని హిందూదేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీలోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీలను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీలోకి చేర్చుకుని క్లీన్‌చీట్ ఇస్తున్నారన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందుత్వం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని, దళిత వ్యతిరేక పార్టీ అయిన బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే ఉన్న రిజర్వేషన్‌లను ఎత్తివేయడం ఖాయమని, అలాంటి పెత్తందారుల పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తగదని అన్నారు.

బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో నిధుల కేటాయింపులో వివక్ష చూపిందని, విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు నెరవేర్చ లేదని, విద్యుత్‌ను కూడా ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నారన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని కో రారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్కయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యా విధానాన్ని కాషాయమయం చేసిందని ఈ విధానం వల్ల ప్రధానంగా యువత సరైన విద్యకు దూరం అవుతుందని దీనిపై మేధోమథనం జరగాలన్నారు. మోడీ పోట్ట కోస్తే అన్నీ అబద్ధాలే అని రాజ్యాంగాన్ని సవరించి దర్జాగా ఎలక్ట్రోబాండ్ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు దర్జాగా రాజ్యాంగబద్ధంగా దోచుకుని దేశంలో ప్రతిపక్షాల ఊసే లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు.

ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించలేకనే మతోన్మాద ఎజెండా ఎత్తుకున్నదని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే శక్తులను నియంతత్వంగా అణిచి వేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ విధానాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా అనుసరించుకుంటూ వచ్చిందన్నారు. ఇలాంటి బీజేపీ, బీఆర్ఎస్ లాంటి బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడ గట్టి ముందుకు సాగాలన్నారు.

ఈ సదస్సులో సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యూ), న్యూడెమోక్రసీ, సీపీఎం ఎంఎల్, ఆర్ఎస్పీ, మాస్‌లైన్, లిబరేషన్, ఫార్వర్డ్ బ్లాక్, ఎస్‌యూసీఐ, ఎంఎల్పీఐ నా యకులు దొంతి రాజేష్, గంగుల దయాకర్, రొయ్యల రాజు, రాచర్ల బాలరాజు, కే.శివాజీ,ఎన్.రవీందర్, కుమారస్వామి, భాస్కర్, రమేష్, ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాబు



నవతెలంగాణ-నర్సంపేట

సమాజంలో అసమానతలు తొలిగిపోవడానికి మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జ్యోతిరామ్ పూలే జయంతి నిర్వహించారు.పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలేవంటి మహనీయుడు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన హక్కులను నేటి పాలకులు మెజార్టీ ప్రజలకు దక్కకుండా చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణ, ప్రంచీకరణ, పట్టణీకరణకు పాలకుల దోపిడీతోడై ప్రజల నడుమ మరింత అసమానత లు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి తరుణంలో అణగారినవర్గాలు మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలు, పనివిధానం ఆయుధంగా చేసుకొని ఉద్యమించాలన్నారు. అధర్మానికి మారుపేరుగా నిలిచిన మనుధర్మశాస్త్రంతో దేశ మూలవాసులను విద్య, ఆస్తికి, అధికారానికి, ఆత్మగౌరవానికి దూరం చేసిన చరిత్రను 180యేండ్ల క్రితమే అధ్యయణం చేసి బహుజనుల ఐక్యత కోసం రక్తసంబంధాల చరిత్రను, అభివృద్ధి కోసం విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పి ఆచరణాత్మక ఉద్యమం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మహిళలకు విద్య ప్రాధన్యతను ఇచ్చారని అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. సావిత్రిబాయిని వివాహమాడి చదువు నేర్పి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిద్దారని తెలిపారు. పూలే ఆశయ సాధనకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అనేక ఉద్యమాలను చేసి మేల్కొల్పారన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించిందన్నారు. కుల, మతాల నడుమ చిచ్చుపెడుతూ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూలే స్ఫూర్తితో బీజేపీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణకార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు గడ్డమీద బాలకృష్ణ, కలకోట అనిల్, జగన్నాధం, కార్తిక్, వజ్జంతి విజయ, విలియం కేరి, ఉదయగిరి నాగమణి, యాకలక్ష్మీ, లక్కరాజు, వెంకన్న, కొలువులు ప్రియాంక, ఎల్లయ్య, వీరన్న, ప్రశాంత్, మల్లేష్, రవి, రాధ, రజిత, నర్సింహారాములు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే అనుమతులు


- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

నిబంధనలు పాటిస్తేనే భవనాలకు అనుమతుల పత్రం జారీ జేయడం జరుగుతుందని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. నిర్మాణం పూర్తి అయిన భవనాలకు ఆక్యు పెన్సి సర్టిఫికెట్ అందజేత కోసం గురువారం కమి షనర్ క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపారు. ఈ సంద ర్భంగా నగర పరిధిలోని కే యు మెన్ గేట్ సమీపం లో పరిమళ కాలనీ ప్రకాష్ రెడ్డి పేట శ్యాయం పేట్ జాగీర్ నక్కలగుట్ట ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్య క్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భక్తుల విరాళాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాం జనేయస్వామి ఆలయ నిర్మాణం కొరకు కరిమిళ్ళ వెంకటమ్మ-స్వామిరావు రూ.5,116లు, ఎర్రబెల్లి దేవేందర్‌రావు జ్ఞాపకార్థం ఎర్రబెల్లి సరిత రూ.25వేలు, సుంకిశాల అనిత-తిరుపతిరావు దంపతులు రూ.20వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-గీసుగొండ

రైతులకు ఇబ్బందికరం అయిన చట్టాలు తీసుకొచ్చి వారిని అరి గోస పెడుతున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరగొని శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలో తెలం గాణ రైతు రాష్ట్ర సంఘం జెండాను ఆవిష్కరించారు. రైతులకు భూమి పంచి పెట్టడంలో కమ్యూనిస్టు పార్టీలు పెద్దన్న పాత్ర పోషించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి రాజారాం, మండల కార్యదర్శి చుక్క శోభ, కోట సారయ్య, హేమలత, అన్నపూర్ణ, దేవయ్య , జయ, చంద్రమౌళి, వీరస్వామి, సారద తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి విడుదలైన నిధులు వెంటనే వినియోగించాలి : పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రతి గ్రామాన్ని అభివద్ధిపరిచే విధంగా గత కేసీఆర్ ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని లింకు చేస్తూ రోడ్లపై దృష్టిపెట్టి మంజూరు చేసిన నిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సకాలంలో అభివద్ధికి ఖర్చు చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం ప్రథమస్థానంలో అభివృద్ధిలో ముందంజలో ఉందని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన నిధులను, ప్రజల మౌలిక వసతులకు సంబంధించిన నిధులు సంపూర్ణంగా సవృద్ధిగా ఖర్చు చేయాలన్నారు. తక్షణమే శాసనసభ్యులు సమీక్ష నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు పెట్టి వెనువెంటనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో మంజూరు అయిన పనులకు ఎంఆర్ఆర్, సిఆర్ఆర్ గ్రాంట్స్ క్రింద అనేక నిధులు నర్సంపేట నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆ పనులు పాత ప్రభుత్వంలో మంజూరై టెండర్, అగ్రిమెంట్ కూడా పూర్తి చేసుకున్నాయన్నారు.

పనులు మాత్రం నాలుగు నెలలకాలంలో ఒక్క పని కూడా నియోజకవర్గంలోని ఒక్క పల్లె, మండలంలో ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి జరిగేనా...? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో జీవో నెంబర్ 447 అనుసరించి రూ.23 కోట్లు 18 బీటి రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది. జీవో నెంబర్ 396 అనుసరించి రూ.40.13 కోట్లు 13 బీటి రోడ్ల నిర్మాణం మూడు బ్రిడ్జిల నిర్మాణానికి మంజూరు కావడం, జీవో నెంబర్ 260 అనుసరించి 32 కోట్ల 56 లక్షల రూపాయల తో 25 బీపీ రోడ్ల నిర్మాణం, జీవో నెంబర్ 242 అనుసరించి 37 కోట్ల 42 లక్షల రూపాయలతో 24 బీటీ రోడ్ల నిర్మాణాలు మంజూరు అయినప్పటికీ నియోజకవర్గంలో ఒకపని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. ఇప్పటికైనా ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 12,13 తేదీల్లో పూలతో నిర్వహించే నిరసన కార్యక్ర మాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, చెటుపల్లి మురళి, క్లస్టర్ ఇన్చార్జులు శ్రీనివాస్ గౌడ్, మోహన్ రావు, శివాజీ,శ్రీనివాస్ గుప్తా, రాజారాం,శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలిపై దాడిని నిరసిస్తూ ధర్నా

- ధర్నాకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య సంఘీభావం



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

మున్సిపాలిటీ కార్మికురాలు చుక్క కమలపై దాడి చేసి దురుసుగా మాట్లాడి ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన పల్లెబోయిన శశి, శశిరేఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ముందు బాధిత మున్సిపాలిటీ కార్మికురాలు చుక్క కమలకు న్యాయం చేసేంతవరకు విధులు నిర్వర్తించరాదు అంటూ కార్మికులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఇతర సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన కమల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో విధులు నిర్వర్తిస్తూ దాహం వేయడంతో వార్డు పరిధిలో ఉన్న పల్లెబోయిన శశి, శశిరేఖల ఇంటికి వెళ్లి మంచినీళ్లు అడగడంతో కులం తక్కువ దానివి మా ఇంటికి వస్తావా అంటూ దాడి చేసి దురుసుగా మాట్లాడుతూ ఇంటి గేటుకు కమల తలను గుద్దుతూ చాతిపై పిడుగులు గుద్దడమే కాకుండా నీచ పదజాలంతో మాట్లాడుతూ కులం పేరుతో దూషించడం సమంజసం కాదని అందుకు బాధ్యులైన శశిరేఖ ,శశి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి మున్సిపాలిటీ కార్మికురాలైన చుక్క కమలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకెప్పుడు మున్సిపాలిటీ సిబ్బందిపై దాడి చేయకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇంకొకరికి గుణపాఠం వచ్చేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. న్యాయం జరిగేంత వరకు మున్సిపల్ కార్మికులు పనులు చేయవద్దని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కళ్యాణ్, కృష్ణంరాజు, ప్రమోద్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది జవాన్లు రాజు ,కిషోర్ ,ఐలయ్య ఇతర కుల సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!

నవతెలంగాణ-హనుమకొండ



ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బుఎరకు ఆశపడితే మరో ఐదేళ్లపాటు మోసపోవడం ఖాయమని జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెనింగ్ కమిటీ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్‌నాథ్ అన్నారు. గురువారం ఉదయం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో 'ఓటు అమ్ముకోవద్దు. డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం' పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి వీరయ్య, జిల్లా నాయకులు గగన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బొక్కలగడ్డ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ముస్లింలకు అత్యంత పవిత్రమైనటువంటి రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు హన్మకొండ బొక్కల గడ్డ ఈద్గాలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్గాలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని కోరారు. మత సామరస్యాన్ని లౌకికవాదాన్ని కాపాడేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసి మెలిసి సుఖసంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-శాయంపేట



రక్తదానం ప్రాణదానంతో సమానమని ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు నాలికే ప్రతాప్, మగ్గం సుమన్‌లు అన్నారు. మండలంలోని పత్తిపాకలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతినీ పురస్కరించుకొని ఏబీఎస్ఎఫ్, బిఎస్ఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, సతీష్, క్రాంతి, వేణు, యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్, కుమార్, రాజశేఖర్, మీనాచారి, రామ్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నుండి మినహాయించాలి

నవతెలంగాణ-సుబేదారి

మే మాసంలో జరిగే లోకసభ ఎన్నికలలో ఆరు మాసాలలో ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపునిస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వులు విడుదల చేసినా కొంత మంది ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎన్నికల డ్యూటీకి రావలసిందిగా జిల్లా ఎన్నికల అధికారులు కోరుతున్నారని వారికి మినహాయింపు ఇవ్వాలని డిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ.గోవిందరావు కే.యాకయ్యలు కోరారు. జిల్లా కలెక్టర్ మానవతా దక్పథంతో ఆలోచించాలని కోరారు.

స్వాతంత్ర్య ఉద్యమ వారసత్వాన్ని కొనసాగించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఆల్ ఇండియా కిసాన్ సభ అందించి స్వాతంత్ర్య ఉద్యమ వారసత్వాన్ని కొనసాగించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. గురువారం అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భవ దినోత్సవం నిర్వహించారు. కిసాన్ సభ జెండాను రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లక్క రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బాబు మాట్లాడుతూ బ్రిటిషు సామ్రాజ్య పాలనకు వ్యతిరేకంగా కిసాన్ సభ రైతులను సమీకరించి పోరాడంలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడం కోసం రైతులు సన్నద్ధం కావాలన్నారు. కేంద్రం స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ నాగరాణి, వెంకన్న, విలియం కేరి, అనిల్, రజిత, ప్రియాంక, రాణి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణే జ్యోతిరావుపూలేకు నిజమైన నివాళి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి







నవతెలంగాణ-హన్మకొండ

దేశంలో బీజేపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని నిర్భయంగా చెబుతోందని రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే మహాత్మ జ్యోతిరావుపూలేకు మనమిచ్చే నిజమైన నివాళులని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం హనుమకొండ సిపిఎం జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా జీవితం మొత్తం కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేసి భర్త చనిపోయిన మహిళలకు తిరిగి పునర్వివాహం, గర్భిణీ స్త్రీలకు, వద్దులకు ఆశ్రమాలు ఏర్పాటుచేసి వారికి అండగా నిలబడ్డ మహనీయుడని కొనియాడారు. తన భార్యకు విద్య నేర్పి తద్వారా సమాజంలో ఉన్న స్త్రీ లోకానికి అంత విద్యను అందించడంలో ఎనలేని కృషి చేశారరన్నారు. మనువాద సిద్ధాంతాన్ని మంటకలపాలని జీవిత మొత్తం పరితపించాడని దాని స్థానంలోనే భారత రాజ్యాంగం నేడు దేశంలో అమలవుతుంది కాని ప్రస్తుతం రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్రచేస్తుంది కాబట్టి వచ్చేఎన్నికల్లో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, మంద సంపత్, కాడబోయిన లింగయ్య, నాయకులు ఓరుగంటి సాంబయ్య రమేష్, రాజు, రవి, రమేష్, జయశ్రీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు కేవీపీఎస్ పోరాటం : మంద సంపత్

మహనీయుల స్ఫూర్తితో సమసమాజ స్థాపన కోసం కుల వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) పోరాటం చేస్తుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకొని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం, సమ్మయ్య నగర, కాకతీయ యూనివర్సిటీలో ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సమ్మయ్యనగర్‌లో జరిగిన జయంతి సభకు సమ్మయ్య నగర్ కార్యదర్శి దానబోయిన రాంబాబు అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సమాజంలోని అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కోసం, స్త్రీల సమానహక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం ఆయన అనేక సంఘసంస్కరణలు చేపట్టారని అప్పుడు ఈ దేశంలో ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ఒక మనిషిని సాటి మనిషి ముట్టుకోలేని స్థితిలో ఒక దుర్మార్గమైన వ్యవస్థ ఈ దేశంలో ఉందని, అనాదిగా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తూ కులవ్యవస్థలను సృష్టించి, సమాజంలో అంతరాలను పెంచి, మూఢనమ్మకాలను వ్యాప్తి చేస్తూ, సమాజంలో ఒక శాతంగా ఉన్న బ్రాహ్మణ ఆధిపత్య కులాలు 99శాతంగా ఉన్న మెజార్టీ కులాలను శూద్రకులాలుగా విభజించి అనేక బాధలకు గురిచేసారని అన్నారు. అనేకమందిని కులవృత్తులు చేసేవారిగా తయారుచేసి ఆ వర్గాలకు విద్య అందకుండా, ఉపాధి అవకాశాలు లేకుండా శ్రమజీవులుగా మార్చి బానిసలుగా చేస్తున్న ఆ సమాజంలో సమాజం అభివద్ధి చెందాలంటే అందరికీ విద్య ఉండాలని అంటరాని వర్గాల కోసం మొదటగా పాఠశాలను స్థాపించి విద్యనందించారన్నారు.

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు విద్య లేకుండా సమాజ పురోగమన అభివృద్ధి జరగదని స్త్రీ విద్యపై నిరంతరం పోరాటం చేసిన యోధుడు, మొదటగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి బాలికల పాఠశాల స్థాపించి స్త్రీవిద్య కొరకు పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త, వితంతు వివాహాలను ప్రోత్సహించారని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలేను తన గురువుగా స్వీకరించి ఆయన స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నిర్వహించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ శూద్ర వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించారు.

నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మశాస్త్రాన్ని అమలు చేసి మళ్లీ శూద్ర వర్గాలను బానిసలుగా మార్చడానికి అనేక రకాలుగా ప్రయత్నం చేస్తుందని రాజ్యాంగ రక్షణ కోసం, సమసమాజ స్థాపనకై ఆమహనీయుల అడుగుజాడల్లో, వారి స్ఫూర్తితో రాబోవు కాలంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో చైతన్యవంతమైన కార్యక్రమాల ద్వారా పోరాటాలు నిర్వహించాలని మంద సంపత్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, అర్షం రామ్ కి, సహాయ కార్యదర్శిలు గడ్డం అశోక్, దానబోయిన రాంబాబు, రమేష్, కుమార్, అరుణ, రావుల శేఖర్, రావుల రాకేష్, నరేష్, వాటం శేఖర్, తవటం శేఖర్, రమేష్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే : కంచర్ల కుమారస్వామి

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహనీయుడు జ్యోతిరావు పూలే అని రజక వత్తిదారుల సంఘం హనుమకొండ జిల్లాప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ మహాత్మ జ్యోతిరావు పూలేనగర్‌లో జిల్లా రజక వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి జిల్లా కమిటీ మెంబర్ పొట్లపల్లి రాజా అధ్యక్షతన ముఖ్య అతిథిగా కుమార స్వామి హాజరై మాట్లాడుతూ కులమతాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుని ఘనత ఈరోజు మనం గుర్తు చేసుకోవాలని సూచించారు. చరిత్రను వక్రీకరిస్తూ భారతదేశాన్ని ఏలుతున్న బి జేపీ ప్రభుత్వం కులమతాల మధ్య చిచ్చు పెడుతూ మత రాజకీయాలకు పాల్పడుతూ మళ్లీ అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని కాని విద్యావంతులు మేధావులు ఆలోచించి కుల మతాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు.

అదేవిధంగా రజకులకు కూడ ప్రత్యేక చట్టాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల లావణ్య, శివరాత్రి రజిత, మియాపూర్ శ్రావణి, మేకల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీరందక ఎండిపోతున్న మొక్కజొన్న పంటలు

- డీబీఎం 31 పరిధిలో 300 ఎకరాల పంట నష్టం
- పరిహారం చెల్లించాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ-శాయంపేట

ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి రబీ సీజన్లో సాగుచేసిన మొక్కజొన్న పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. దీంతో పంట సాగుకు పెట్టిన పెట్టుబడి వచ్చేపరిస్థితి లేదు. ఎకరాకు రూ. 50 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. శాయంపేట గ్రామ శివారులో ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి చౌడు భూములలో ఖరీఫ్ సీజన్లో పత్తిసాగు చేసి, పంటను తొలగించి రబీ సీజన్లో మొక్కజొన్నపంట సాగుచేశారు. మూడు తడుల సాగునీరు అందడంతో ప్రస్తుతం మొక్కజొన్న పీచు వేసే దశకు చేరుకుంది. మార్చి నెల నుండి ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందకపోవడంతో పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయి. కొందరు రైతులు సమీప చెరువునుండి కిలోమీటర్ మేర పైపు లైను వేసి సాగు నీరు అందించేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

చెరువులలో కూడా నీరు అడు గంటి పోవడం, ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాక పోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో పంట సాగుకు పెట్టిన పెట్టుబడి, భూమి కౌ లు డబ్బులు కూడా రాలేని పరిస్థితి నెలకొందని రైతులు నూటంకి మురళి, బెరుగు సతీష్, కందికొండ శంకర్, కోల మచ్చయ్య, ముష్కే అశోక్, గాజె తిరుపతి, హనుమాండ్ల రమేష్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు ఏప్రిల్ చివరి వరకు నీరు ఇస్తామనిచెప్పి, మార్చినెల మాత్రమే సాగునీరు విడుదల చేసి నిలిపివేయడంతో నీరులేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దామెర మండలం ల్యాదల్ల వద్ద షట్టర్‌దించి నీరు రాకుండా ముళ్ల కంపవేసారని, రైతులందరం కలిసి తాళ్ల సహాయంతో నీళ్లలోకి దిగి కంపలు తీసివేసినా నీరు రాకుండా అక్కడి రైతులు అడ్డుపడ్డారని రైతులు తెలిపారు. 4ఎకరాలలో పంట సాగు చేశానని, ఎకరాకు రూ.10వేల చొప్పున కౌలుకు తీసుకున్నానని, మొక్కజొన్న పంట సాగుకు ఎకరాకు 30 వేల పెట్టుబడి అయిందని, సాగునీరు అందక పంటలు ఎండిపోయి పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతు బెరుగు సతీష్ తెలిపారు.

ఎస్సారెస్పీ నీరు అందక సమీప దేవుని చెరువు నుండి 150 పైపులు వేసి రెండు మోటార్లతో పంటలకు నీరు అందించినా చెరువులో నీరు అడుగంటి పోవడంతో పంట ఎండిపోయిందని రైతు నూటంకి మురళి తెలిపారు.

రైతులను ఆదుకోవాలి : నీల రవీందర్‌రెడ్డి



ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి పంట సాగు చేయగా నీరందక పంటలు ఎండిపోయా యని, పంటలు ఎండిపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలి. ఆరు ఎకరాల భూమిని ఎకరాకు రూ.14 వేల కౌలుకు తీసుకొని రబీ సీజన్లో మొక్కజొన్న పంట సాగు చేశా.

ఎస్సారెస్పీ ద్వారా 3 తడులు నీరందించగా పీచు వేసే దశకు చేరుకుంది. కాలువల ద్వారా నీరు రాక పంట పూర్తిగా ఎండిపోయింది. కౌలుకు పంట సాగుకు రూ.2.5 లక్షల ఖర్చు అయింది. రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేపట్టి పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-నయీంనగర్

మహాత్మా జ్యోతిరావ్‌పూలే 197వ జయంతి సందర్భంగా హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీలో పూలే విగ్రహానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ కావ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని, వారిఆదర్శాలు, ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలన్నారు. అట్టడుగు ప్రజల అభివృద్ధికి, మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి, విద్యావ్యాప్తికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. చదువు లేకపోవడం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. బాలికల విద్యతోపాటు కుల వ్యవస్థను వ్యతిరేకించి సమస మాజ స్థాపనకు ఆనాడే కృషిచేసిన గొప్ప మహనీయుడని అని తెలిపారు. దోపిడీ వ్యవస్థ నుంచి అట్టడుగు ప్రజలను అంటరాని వారిని విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన పూలే జీవితం అందరికీ ఆదర్శమన్నారు.

రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల చిన్నారి మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆగిఉన్న లారీని కారుఢీకొన్న సంఘటనలో రెండేళ్ల చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలం లోని గూడెప్పాడ్ వద్ద గురువారం రాత్రి జరిగింది. సీఐ క్రాంతికుమార్ కథనం ప్రకారం ఆలేరుకు చెందిన ఒక కుటుంబ మల్లూరులో దైవదర్శనానికి వెళ్లి తిరిగి ఆలేరు వెళ్లే క్రమంలో గుడెప్పాడ్ స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని మారుతి సుజుకి కారు వెనుక నుండి వేగంగా ఢీకొనడంతో ఆ కుటుంబంలోని రెండేళ్ల పాప అక్కడికక్కడే మృతిచెందగా తల్లికి తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సం ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినం







నవతెలంగాణ-ఆత్మకూరు

మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ జరుపుకుంటా రని మాజీ స్పీకర్ సిరికొండ మధు సూదనాచారి అన్నారు. గురువా రం మండలంలోని గుడెప్పహడ్ మానికి చెందిన మాజీ కో-ఆప్షన్ మెంబర్, తెలంగాణ ఉద్యమకారుడు, బాబుమియా (చిరు) తన నివాసంలో రం జాన్ పండుగ విందును అందించారు. ఈ కార్యక్రమానికి సిరికొండ మధుసూదనాచారి, ఏసీపి శివరామయ్యరైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తొలుత మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత నెల రోజుల నుండి ఉపవాస దీక్షలు చేసి నేడు రంజాన్ పండుగతో దీక్షముగించే పవిత్రమైన మాసంగా ముస్లిం సోదరులు భావిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు ఆత్మకూరు మండలం వ్యాప్తంగా హౌజుబుజుర్గు, కటాక్షపూర్ ,అక్కంపేట, కొత్త గట్టు, మల్కపేట గూడెప్పడ్ గ్రామాల్లో ముస్లిం సోదరులు వస్త్రాలు ధరించి, ఈద్గాల వద్దకు చేరుకోని చిన్న పెద్దలు అందరూ కలిసి సామూహిక ప్రత్యేక ప్రార్థనలుచేశారు. అనంతరం మతగురువులు రంజాన్ విశిష్టతను వివరించి రంజాన్ మాసం నేర్పిన సద్బుద్దులు ఆచరించాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒక రు శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలోని ఈద్గా మైదానంలో గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మత గురువు అబ్దుల్లా నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలై బలై చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం సోదరులు ఎండి అంకుశావళి, రాజ్ మహమ్మద్, రఫీ, సర్వర్, సాదిక్, కమురుద్దీన్, జమాలుద్దీన్, జానీసైదా, పాష తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యంతోపాటు స్నేహభావం : ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నెక్కొండలో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతికి ముస్లిం సోదరులు దివ్య ఖురాన్‌ను బహుకరించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, కుసుమ చెన్నకేశవులు, పాపిరెడ్డి, విజయ్, ఈదునూరి సాయికృష్ణ, మాదాటి శ్రీనివాస్, రావుల మహిపాల్ రెడ్డి, పోలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, బాల్నే ప్రశాంత్ తదితులున్నారు.



కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కార్ల్ మార్క్స్ కాలనీలో పార్టీ కార్యకర్తలను పరామర్శించిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ జావిద్ ఆహ్వానం మేరకు రంజాన్ పర్వదిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా షేక్ జావిద్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి వారు ఏర్పాటు చేసిన తేనేటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా జావిద్ కుటుంబ సభ్యులు తొలిసారి తమ ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే నాగరాజును శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు నిమ్మని శేఖర్ రావు, మార్నేని వెంకటేశ్వరరావు, గడ్డం శివరాం ప్రసాద్, 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు ఆడుప మహేష్, సౌరం చిన్నయ్య సౌరం అభిలాష్, పత్రి రాజేష్, శంకర్, పురాణం రవి, తూర్పాటి సారయ్య, ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, బిక్షపతి, సారంగం, యూత్ నాయకులు సౌరం టోని, పైసా మహేష్, నీలం రాజేష్, అఖిల్, కస్తూరి భారత్, పిట్ట సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీ నగర్ దర్గాలో....

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని ఎల్బీనగర్ ఈద్గా ఘని అబ్దుల్ అజీజ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి సాదిక్, ఎండి అబ్దుల్లా లు అన్నారు. రంజాన్ పండగను పురస్కరించుకొని గురువారం 21వ డివిజన్ ఎల్బీనగర్‌లోని ఈద్గా ఘని అబ్దుల్ అజీజ్ లో వేలాదిమంది ముస్లింలు భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు సర్వర్, ఖాదర్, హుస్సేన్, వాజీద్, జక్రియా, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

పర్వతగిరి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం మండల కేంద్రం లోని స్థానిక మజీద్ లో పలువురి ముస్లింలను కలిసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన సేమ్యా పాయసం, తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్ ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రంజాన్ నెల ప్రారంభం నుంచి 30 రోజులపాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు చేశారు. ఈ ఉపవాస దీక్షలు బుధవారం ముగియడంతో గురువారం రంజాన్ పర్వదినాన్ని నిర్వహించారు. ముస్లిం, మైనార్టీ సోదరులు చిన్న పెద్ద తేడా లేకుండా మండల కేంద్రంలో మజిదే మహమ్మదీయ మండలం మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి.అయుం, జిల్లా మైనార్టీ కో-ఆప్షన్ నెంబర్ ఎండి రఫీ ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాధర్, షేక్ యాకుబ్ పాషా , బషీర్, వలి, యాకూబ్, జాన్, బొత్త తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని ఏడున్నందుల గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా చేస్తున్న చెరువు పూడిక తీత పనులను ఏపీఓ నరిగ కుమార స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక, మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్యూబిక్ మీటర్ల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.300 వర్తిస్తుందని సూచించారు. కూలీలకు కొలతలపై అవగాహన కల్పించారు. పని ప్రదేశంలో నీడ, మంచినీళ్ల, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తదితరాలను పరిశీలించారు. ఆయన వెంట ఈసీ రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ సందుల వెంకన్న, మెట్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఈనెల 12న స్థానిక ప్రిస్టన్ మైదానంలో జనగామ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్‌తో పాటు వివిధ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



జ్యోతిరావుపూలే మార్గం అనుసరణీయం

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు

నవతెలంగాణ-జనగామ

అంతరాలు లేని సమాజనిర్మాణానికి ఆడ, మగ తేడా లేకుండా అందరికీ సమానమైన విద్య అందించినప్పుడు మాత్రమే సాధ్యమౌతుందని, సమాజంలో వెలుగులు నింపిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అన్నారు. మహాత్మాజ్యోతీ రావ్‌పూలే 197వ జయంతి వేడుకలను గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చంద్రశేఖర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీహరి ,వివిధ మండలాల బాధ్యులు కనకయ్య ,జంపయ్య ,గోవర్ధన్ రెడ్డి ,రవీందర్ ,దామోదర్ రెడ్డి ,వనం నర్సింహులు తడిటరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ మరియు ఎంఆర్పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు బొట్ల మహేష్ మాదిగ, గంధమల్ల ఉదయ్ కిరణ్ మాదిగ, గడ్డం సోమరాజు మాదిగ, కొమ్ముగాళ్ల కష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలకు 'పల్లా' రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-జనగామ

రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పండగ సందర్భంగా దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



రాహుల్ ప్రధాని కావాలన్నదే లక్ష్యం

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

నవ తెలంగాణ-గోవిందరావుపేట

భారతదేశానికి యువ నేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నదే మన ముందున్న ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని బుసాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు పాయం యాదగిరి అధ్యక్షతన జరిగింది. సుధాకర్ హాజరై మాట్లాడారు. మహబూబాద్ పార్లమెంటరీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోరిక బలరాం నాయక్ పోటీ చేస్తున్నారని, అధిక మెజార్టీతో ఆదరించాలని కార్యకర్తలకు సూచించారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారు ఫారం 6 ద్వారా పేరు నమోదు చేసుకోవాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే అధిక మెజారిటీని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను వివరించి మేనిఫెస్టోలో పేర్కొన్న వాటి గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పాశం మాధవరెడ్డి , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసార్ల రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి,కిసాన్ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు మరుకల రాజశేఖర్ రెడ్డి,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బేతి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పాశం యాదయ్య, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిప్పరపు రాజబాబు, సీనియర్ నాయకులు సాయి పాల్గొన్నారు.



అంబేద్కర్ జయంతికి యాజమాన్యం స్వీట్లు పంచాలి

టీఎస్ యూఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం నిర్వహించే సెంట్రల్ ప్రోగ్రామ్ తోపాటు ముందు రోజు కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర,గట్టయ్య డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయం బాతాల రాజ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతికి సెంట్రల్ ప్రోగ్రాంకు కార్మిక నాయకులందరి ఆహ్వానించాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి జనార్ధన్,నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి,కె. లింగన్న,రాళ్ల బండి బాబు,జయశంకర్, ఈ. శ్రీధర్, వెంకటేష్, శివ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలి

భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురేయాలి

భువనగిరి పార్లమెంట్

నర్మెట్ట, తరిగొప్పుల సీపీఐ(ఎం) ఇంఛార్జి ధర్మభిక్షం

నవతెలంగాణ- వరంగల్ డెస్క్



భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంట్ నర్మెట్ట, తరిగొప్పుల సీపీఐ(ఎం) ఇంఛార్జి ధర్మభిక్షం అన్నారు. గురువారం నర్మెట మండల కార్యదర్శి ప్రజ్ఞపురం నర్సింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్‌ను జనగామ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సమావేశంలో సిపిఎం నాయకులు కొన్నే సిద్దులు , ముక్కర మల్లేష్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసిన సామాజిక వేత్త, మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గంలో జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని రాజీవ్‌చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు ,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని అన్నారు.కార్యక్రమంలో మాసంపల్లి నాగయ్య, గాదెపాక యాకయ్య , ఏనుగ తల వెంకన్న, ఏనుగతల రాజు, దండిగా పెద్దపురం, కత్తుల అశోక్, తోట రాజు, కుమార్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బహుజన కులాల ఐక్యవేదిక, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమన్వయంతో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్మగాని ఎంకన్న అధ్యక్షత వహించగా చాకలి ఐలమ్మ వారసురాలు చిట్యాల శ్వేతాసంపత్, మాజీ దేవస్థానం చైర్మన్ మూల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కమ్మగాని పరమేశ్వర్, కమ్మగానీ నాగన్న, బిజ్జాల అవిరినేని సోమేశ్వర్‌రావు, సోమన్న, మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు, శ్రావణ్‌కుమార్, చిదురాల శ్రీనివాస్, బుర్ర కుమార్, దుంపల సంపత్, చెరిపెల్లి అశోక్, పశులాది ప్రశాంత్ ,పబ్బా సంతోష్ ,చిత్రాల మహేందర్, రాపోలు తిరుపతి ,బిరెల్లి రవి వర్మ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ కొనియాడారు. గురువారం బస్టాండ్ వద్ద జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అన్నారు. చదువులతోనే సమన్యాయం, అభివద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడని అన్నారు. ప్రతీ ఒక్కరూ పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బోసు ఐలయ్య, రజక సంఘం అధ్యక్షులు నల్లతీగల లక్ష్మయ్య, కొలిపాక రవి, రవి ముదిరాజ్, ఉప్పునూతల మల్లయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రంజాన్ పర్వదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా చైర్మన్ జాఫర్ షరీఫ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం డివిజన్ పరిధిలోని, అన్ని గ్రామాల ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో మతపెద్దలు, కో ఆప్షన్ సభ్యులు మైబుపాషా, పాషాబాయ్, ఖలీం, రహ్మతుల్లా, పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సద్గుణాలకు నెలవు రంజాన్ వేడుక కావడంతో గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని మసీదుల్లో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు దానధర్మాలు చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ వ్యవసాయ మార్కెట్ ను గురువారం డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి సందర్శించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో దళారుల పాత్ర సహించేది లేదన్నారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. రైతులకు ధైర్యం, భరోసా ఇచ్చారు. రైతులకు నష్టం జరిగే విధంగా ప్రవర్తించే వారు తమ చర్యలను సరిదిద్దుకోవాలని కోరారు. దళారుల పాత్ర లేకుండా గిట్టుబాటు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కాంగ్రెస్ పార్టీ వారికి మద్దతుగా పోరాడుతుందన్నారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, చిర్రా హనుమంతరెడ్డి ఉన్నారు.



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సున్నపు వెంకన్న రోడ్డు ప్రమాదానిక గురై మతి చెందగా గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న యువజన సంఘం మండల బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మనోహర్ సైదులు రవీందర్ శ్రీకాంత్ సతీష్ ఉప్పలయ్య కష్ణ సోమయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన గుజ్జుల కనకయ్య ఆకస్మిక మృతి చెందగా వారి కుటుంబానికి సామాజికవేత్త నల్లనాగుల వెంకటచారి సహకారంతో కట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన నల్లనాగుల వెంకటచారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, కార్యకర్తలు బొజ్జ వెంకటేష్ ,గొడుగు కమలాకర్, బోయ సతీష్, బోయ వెంకటేష్, బోయ ప్రవీణ్, బోయబాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

శ్రీ వేంకటేశ్వర బధిరుల

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీనర్సమ్మ

నవతెలంగాణ-ములుగు



2024-25 విద్యా సంవత్సరంనకు గాను ప్రవేశాలకు ములుగు జిల్లా నుంచి దరఖాస్తులను స్వీకరిస్తునట్లు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీనర్సమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థుని విద్యార్థులు దరఖాస్తు చేసుకు నేందుకు అర్హులన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల - మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్ ఎన్ఐటి, హన్మకొండ జిల్లా లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 38 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతి గహం కల్పిస్తూన్నామన్నారు. పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం రిజల్ట్ తో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు. దరఖాస్తులు ఏప్రిల్ 30 వరకు స్వీకరిస్తామని తెలిపారు. దరఖాస్తుతో పాటు తప్పని సరిగా ఈ వికలాంగుల సదరం సర్టిఫికెట్, పుట్టిన తేది సర్టిఫికెట్, స్టడీ (స్టడీ) సర్టిఫికెట్, కులం ఆదాయం ధ్రువీకరణ సర్టిఫికెట్, ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్, 4 పాస్ ఫోటోలు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 6300585912, 9440739423, 8801117608, 9866673486, 8008136309 సంప్రదించాలని ఆమె కోరారు. లేదంటే శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్ఐటి, జిల్లా: హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం - 506004 చిరునామాలో నేరుగా సంప్రదించొచ్చని సూచించారు.



బ్రిడ్జి పనులకు సీజ్ చేసిన ఇసుక !

కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం...

నవతెలంగాణ-వెంకటాపురం

స్థానిక రెవెన్యూశాఖలో అధికారుల తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. మండలంలోని కంకలవాగుపై రూ.4.11 కోట్ల ఎఫ్‌డిఆర్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పనులకు అనుమతి పొందిన ఇసుక క్వారీ నుండి ఇసుకను తరలించుకోవాలి. కానీ సంబంధిత కాంట్రాక్టర్ సమీపంలోని గోదావరి నది నుండి ఇసుకను తరలించి బ్రిడ్జ్ నిర్మాణ ప్రాంతంలో భారీగా నిల్వచేశారు.విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్, రెవెన్యూశాఖ సిబ్బంది ఎస్సై ఆర్ అశోక్‌లు ఈ నెల 2 వతేదీన పరిశీలించారు. ఈ ఇసుక ను అక్రమమంగ తరలించి బారీ స్థాయిలో ఇసుక నిల్వచేశారంటూ ఇసుక నిల్వలను రెవెన్యూశాఖ అధికారులు సీజ్ చేశారు. సుమారు 120 ట్రాక్టర్‌ల వరకు ఇసుక ఉంటుందని, రవెవెన్యూ అధికారులు అంచనా వేశారు. ఇంత వరకు బాగున్నా అధికారులు అక్రమం అంటూ సీజ్ చేసిన నిల్వ సక్రమం అయింది. ఆ నిల్వలను కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మాణ పనుల్లో తిరిగి వినియోగిస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. పైగా తహసీల్దార్ తో మొత్తం మాట్లాడానంటూ సదరు కాంట్రాక్టర్ బహిరంగంగా వ్యాఖ్యనించినట్టు తెలుసింది. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరెందుకు ప్రయత్నం చేసినా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.



మహబూబాబాద్ ఎంపీగా ఆదిరించాలి

బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత

నవతెలంగాణ-తాడ్వాయి

మహబూబాబాద్ ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటిలో నిలిచిన నేను అయిన మాలోత్ కవితను అందరూ ఆదరించి, అధిక మెజార్టీ తో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు దండగల మల్లన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి వచ్చి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సారి కూడా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ రథసారధి కేసీఆర్ గుర్తించి నాకే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అందరూ ఈసారి కూడా అత్యధిక మెజారిటీతో ఎంపీగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో తెలంగాణ గళం వినిపిస్తారని అన్నారు. తెలంగాణ గురించి మాట్లాడే పార్టీల నాయకులు ఎవరు ఉండరని, బిఆర్ఎస్ నాయకులు పార్లమెంట్లో గల విప్పుతారన్నారు. కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్, బిజెపికి చెందిన ఎంపీలు వారి నాయకత్వం ప్రకారం నడుచుకుంటారని అన్నారు. వారికి వేరే ప్రయోజనాలు ఉంటాయని, కానీ బిఆర్ఎస్ నాయకుడు కేసిఆర్ కు మాత్రం వేరే ప్రయోజనాలు లేవు అని అన్నారు. కేవలం రాష్ట్రం కోసం పోరాడి, తెలంగాణను సాధించారని కవిత తెలిపారు. ఈసారి కూడా ప్రతి గ్రామంలో అధిక మెజార్టీతో బిఆర్ఎస్ కు ఓటు వేసి మెహబూబాబాద్ ఎంపీగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గొంది వాణిశ్రీ, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, నాయకులు దిడ్డి మోహన్ రావు, రమణయ్య, ఇంద్రారెడ్డి, పుర్రి స్వరూప, గడ్డం అరుణ, సోమ నాగమ్మ, ఊకే మోహన్ రావు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

పలు గ్రామాల్లో పోలీసుల కవాతు



నవతెలంగాణ-చిన్న గూడూరు

మండలంలోని గుండంరాజుపల్లి, మంగోలిగూడెం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికావద్దన్నారు. కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా ఓటు హక్కు అందరికీ సమానమని చెప్పారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-గార్ల

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో సజనాత్మకతను వెలికి తీయడమే తమ పాఠశాల లక్ష్యం అని నిర్మల స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ శలేట్ అన్నారు. స్థానిక నిర్మల స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అబాకస్ (గణితం), సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, వ్యాసరచన,డిబేట్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా శాలేట్ మాట్లాడుతూ అయా విభాగాలలో విద్యార్థులు మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ జైస్ ,సినీ జర్లిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రహదారులపై ఉన్న..
పారిశుద్ధ్యం తొలగింపు..!
నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారులకు నాలుగు వైపులా ఉన్న పారిశుద్ధ్యం కుప్పలను తొలింగించారు. నవతెలంగాణలో "జాతీయ రహదారులపై పారిశుద్ధ్య కుప్పలు" -అధికారుల పర్యవేక్షణ కరువు... వార్త కథనంపై మరిపెడ మున్సిపల్ అధికారులు గురువారం స్పందించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు హెల్త్ ఇన్స్పెక్టర్ వీరన్న ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బందితో మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, జాతీయ రహదారుల వెంట ఉన్న పారిశుద్ధ్య కుప్పలను తొలగించారు. రోడ్లను శుభ్రం చేసి బిసింగ్ పౌడర్ చల్లారు. అంతేగాక వ్యర్థ పదార్థాలను రోడ్లపై వేస్తున్న పలువురు చిల్లర దుకాణ దారులను, చికెన్‌షాపు యజమానులను మున్సిపల్ శాఖ అధికారులు హెచ్చరించారు. చెత్త బండి ఇంటి ముందడికి వచ్చినప్పుడు చెత్త బండి లో వేయాలని సూచించారు. గత కొంతకాలంగా పారిశుద్ధ్య కుప్పలతో దుర్గంధంతో సతమతమవుతున్న ప్రజలకు నవతెలంగాణ వార్త కథనం పరిష్కారం దశగా యిజోషి చేసింది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు నవ తెలంగాణను అభినందించారు. అధికారులు నిరంతరం పరివేక్షణ ఉండాలని పట్టణ ప్రజలు వారిని కోరారు.



మహనీయుల పుస్తకాల పంపిణీ

నవ తెలంగాణ మహబూబాబాద్

ఎస్సీ స్టడీ సెంట్రల్‌లో మహాత్మాపులే జయంతి సందర్భంగా గురువారం మహనీయుల పుస్తకాలను గిరజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులుతు కిషన్‌నాయక్ పంపిణీ చేశారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఎస్సీ స్టడీ సెంటర్‌లో కోచింగ్ తీసుకుంటున్న గ్రూపు 1,2,3 విద్యార్థకు పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో మొదటిసారిగా స్త్రీ విద్య కోసం, స్వేచ్ఛ సమానత్వం కోసం, సామాజిక మార్పు కోసం చైతన్య పరిచిన గొప్ప మహనీయుడు జ్యోతిబాపులే అని కొనియాడారు. వితంతు పునర్వివాహలను ప్రోత్సహించి మూఢాచారాలు, బాల్య వివాహాలు, సతీసహగమనాన్నికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో కేయుపిఎస్ నాయకులు రామ్మూర్తి, న్యాయవాది వాసం ఆనంద్, యాలాద్రి. ధనలక్ష్మి, వీరభద్రం, బోడ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



'పైలా' ఆశయాలను కొనసాగిద్దాం
సిపిఐ(ఎంఎల్)
న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

నవ తెలంగాణ-బయ్యారం

వీరోచిత శ్రీకాకుళ సాయుధ పోరాట నిర్మాత పైలా వాసుదేవరావు రూపొందించిన ప్రతి ఘటనా పోరాట సిద్ధాంతమే పీడిత ప్రజల విముక్తికి మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. పైలా వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రసంగిస్తూ...ఆయన ఉన్నత ఉద్యోగమైన ఉపాధ్యాయ వత్తిని 1968 నాటికే వదులుకొని ఆదివాసి గిరిజనులను చైతన్యవంతం చేసి విప్లవోద్యమ అగ్ర నాయకుడిగా ఎదిగాడని అన్నారు. పైలా వాసుదేవరరావు నిరాడంబర జీవితం, సిద్ధాంత నిబద్ధత, జీవితాంతం ఆదివాసీ గిరిజనుల కోసం అజ్ఞాత యోధుడిగా పోరాడిన ఆయన జీవితాన్ని, సిద్ధాంతం పోరాటస్ఫూర్తిని ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేశ్, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ గ్రామ నాయకులు ఊకె శేషు, జెరిపోతుల బుచ్చయ్య, మహేశ్, కొదుమూరి నాగేశ్వరరావు, ఎనుగుల మురళీ, వీరబోయిన ఐలయ్య, విశ్వనాదం పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ధర్మసోతు వెంకట్య సోదరుడు ధర్మసోతు మాన్య అకాల మరణం చెందిన. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు గాండ్ల భద్రయ్య మండల యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, గ్రామ ఉపాధ్యక్షులు మెఘ్య నాయక్, నాయకులు యాకన్న, డి యకన్న జగన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు
జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

బహుజనుల ఆరాధ్య దైవం మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. గురువారం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను సీఐటీయూ ఆధ్వర్యంలో పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కుమ్మరి కుంట నాగన్న, నాయకులు తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, సమ్మెట రాజమౌళి, నూనె శ్రీనివాస్,జంగం ఉప్పలయ్య, శ్రీనివాస్, మచ్చ వెంకన్న,,సైదులు పాల్గొన్నారు.



కేవిపీఎస్ ఆధ్వర్యంలో : పూలే జయంతినికుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్ అల్వాల ఆనంద్ నా గిల్లి సురేష్ చేపూరి గణేష్ శేషం ప్రశాంత్ మచ్చ వెంకన్న పులిపాక నాగరాజ్ రమేష్ నునావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి : ఎమ్మెల్యే

అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ పూలే విగ్రహం వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఘనపరపు అంజయ్య కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇల్లందు రోడ్డులోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జన విద్యాసాగర్, వెంపటి విజయరాజ్, బి రాజు, ఏ గోవర్ధన్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుతగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతం సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మాంకాళి సలీం మాట్లాడారు. కార్యక్రమంలో దీకొండ వెంకన్న, చిన్నాలకట్టయ్య, బొబ్బిలి మహేందర్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు, మలిశెట్టి శ్యామ్, గండు నాగన్న, కొట్టం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : స్థానిక మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు భువన నిర్మాణ కార్మిక నాయకులు షేక్ రహీంపాషా, నామరాజు, జీవన్, రణధీర్ పాల్గొన్నారు.

బయ్యారం: మండల కేంద్రంలో టీఎస్ టిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పూలే దంపతులకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ రంగన్న, ప్రజాకవి కొమిరె వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రూప్లా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జి. మంగీలాల్, జిల్లా కార్యదర్శి జి. రామారావు, మండల నాయకులు బి. భాస్కర్, బాలాజీ, బి. రవీందర్, చిరంజీవి, శ్రీకాంత్, తుడుం రాజేష్ పాల్గొన్నారు.

గార్ల : మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు.అనంతరం జరిగిన జయంతి సభలో శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అంబటి వీరాస్వామి, ఆలవాల రామకష్ణ,ఎడ్ల వెంకటేశ్వర్లు, కందునూరి మహేశ్వరావు,జి. వీరభద్రం, కోటయ్య, సాయి, అంజయ్య, రమేష్, కాగితపు ఎల్లయ్య, నాగేశ్వరరావు, శ్యామ్, సంపత్, సురేష్ తదితరులు ఉన్నారు.

మరిపెడ : సంఘ సేవకులు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని అంబేద్కర్ వాది, మరిపెడ మున్సిపాలిటీ 11వార్డు కౌన్సిలర్ ఎడల్లి పరిశ్రమలు అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కోశాధికారి ఇరుగు హరీష్ యూత్ సభ్యులు సునీల్, శివ, మల్సూర్, నాగేష్,రాకేష్, మోహన్, శ్రీకాంత్, బాలకష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో : కుల నిర్మూలన కావాలని సమాజ మార్పు కోసం నిరంతరం సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే గొప్ప ఆలోచనలతో కషి చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కోసం పని చేయాలని, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. మండలంలోని అబ్బాయి పాలెం, మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సీతారాంపురం, తదితర గ్రామాలలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మరిపెడ మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్ ,పత్తిపాటి వినయ్, వెంకటేష్, చింత వెంకటేష్, నవీన్, మల్లపాక విజయ్, గోపి రమేష్, రవీందర్, మధుసూదన్, రాంబాబు, జనక అరుణ, కే సుహాసిని, వెంకటమ్మ, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : దేశంలో అసమానతలు, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేసి సమాజంలో అసమానతలకు గురి అవుతున్న వర్గాలను చైతన్యం చేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తొర్రూరు జెడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ల మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. తొర్రూర్ బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.అనంతపురం కమిటీ కోఆర్డినేటర్, దళితరత్న సోమవారం ఐలయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మహంకాళి బుచ్చయ్య, తిరుపతిరెడ్డి, కుర్ర శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, కిషన్ నాయక్, రాయిశెట్టి వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలో పూలే విగ్రహానికి బీసీ జాక్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.బీసీ జాక్ కన్వీనర్ కొలిపాక వెంకన్న పూలేకు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నరసయ్య, రామడుగు వెంకటాచారి, కంచ వెంకన్న, పోకల శ్రీనివాస్, చాగంటి కిషన్, కుమారస్వామి, మోడం వెంకటేశ్వరు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించాలి

ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహా

నవతెలంగాణ-మహబూబాబాద్

అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ కళాకారులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెరుమాళ్ల జగన్నాథం భవన్లో ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సమావేశం అలవాల రామకష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న వామపక్ష లౌకికశక్తులను వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని అవకాశవాద మతోన్మాద శక్తులను ఓడించడంలో ప్రజా కళాకారులు తమ ఆటపాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. భువనగిరి పార్లమెంటుకు పోటీ చేస్తున్నటువంటి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం జిల్లాలోని కళాకారులు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, చింత ఎల్లయ్య, జంగం ఉప్పలయ్య, మచ్చ వెంకన్న అచ్చ నాగేష్, స్వామి, నరేందర్, మల్లేష్ పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలో మహబూబాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం గురువారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోనీ ఉప్పలపాడు, బాలజీపేట గ్రామ పంచాయతీలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ తరహాలోనే ఎంపీ ఎన్నికల్లో సైతం బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముల్కురి వీరారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు బానోత్ రాము నాయక్, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోడి వీరన్న, ఎంపీటీసీ ఏనుగుల రాకేష్, కేతమల్లు, కోడి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అఖిల భారత కిసాన్ సభ దినోత్సవం

నవతెలంగాణ-బయ్యారం

అఖిల భారత కిసాన్‌సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు జెండా ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు హాజరై మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయాలని, యాసంగి వరి పంట నుంచి క్వింటాలకు రూ.500 రూపాయల బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహార ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు అప్పయ్య, పవను, బిచ్చాలు, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-మరిపెడ

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం ఆరంభం మనీ అలాంటి పవిత్ర మైన రంజాన్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ముస్లిం సోదరులతో అలాయి బలై చేసుకొని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి యాకూబ్ జానీ, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షులు ఎస్ కె సత్తార్ పాషా, అక్తర్ పాషా,ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కేసముద్రం పట్టణానికి మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ వ్యక్తిగత సహాయకుడు షేక్ ముజీబ్ అక్తర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ కేంద్రమంత్రి వర్యులు, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ వారి ఇంటికి తేనేటి విందుకు హాజరయ్యారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ తెలిపి షీర్ ఖుర్మ స్వీకరించారు. వారు మాట్లాడుతూ ముస్లిం సోదర,సోదరీమణులకు ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్, దస్రు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు దయాకం ఉన్నారు.



గార్ల : ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒక్కరికీ ఒక్కరూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈదుల్ ఫితర్ వేడుకలు జరుపుకుంటున్న ముస్లీ సోదరులకు హిందువులు,క్రైస్తవులు శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మతగురువు నదీం అక్తర్, ముస్లిం పెద్దలు యండి రయ్యాన్,మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫియోద్దిన్, షేక్ బుడాన్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండలంలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకూబ్ వాహెద్, తాజు ద్దిన్ ఖాన్, నబి, రహీం, ఫెరోజ్, అమీర్, ఖలీల్, ఇతర ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను జరుపుకున్నారు.

బయ్యారం : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ..ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.

చెల్పూర్‌లో అక్రమ వెంచర్ల తొలగింపు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చేల్పూర్ గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లను గురువారం రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో డోజర్లతో తొలగించారు. 91, 92 సర్వే నెంబర్‌లో కొందరు అనుమతులు లేకుండా వెంచర్లు చేయగా తహసీల్దార్ మురళీధర్‌రావు ఎమ్మార్వై దేవేందర్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి సర్వేయర్ ఆధ్వర్యంలో తొలగించారు. అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే కఠినంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములను అమ్మిన కొని అందులో వెంచర్లు చేసినా సహించేది లేదన్నారు. ప్రభుత్వ భూములను ఎవరు కొనుగోలు చేసినా నష్టపోతారని తహసీల్దార్ తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన..

8మంది బైండోవర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉల్లఘించిన 8మందిపై కేసు నమోదు చేసి మండల తహసీల్దార్ రవికుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సీఎం రేంవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన క్రమంలో 8మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కేశారపు నరేశ్, నారమల్ల నవీన్,మంతెన సమ్మయ్య, ఇందారపు సిద్ధు,పులిగంటి రాములు, ఇందారపు మహేష్, నారమల్ల రంజిత్, కేశారపు బాలయ్య తదితరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడి

- 12 మందిపై కేసు నమోదు
- రూ. 3,71,240 నగదు, పలు డాక్యుమెంట్లు స్వాధీనం

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహదేవ్ పూర్ లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డీఎస్పీల ఆధ్వర్యంలో 12 బందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ.3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి



మాట్లాడుతూ.... చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపరుల పై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని అన్నారు. బాధితులు వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. అలాగే ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, కాటారం డీఎస్పీ జి. రామ్మోహన్‌రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవ్పూర్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, నాగార్జున రావు, రాజేశ్వర్ రావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని మంత్రి అన్నారు. అలాగే ములుగు మండలం జాకారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎండి లాల్ పాషా ఇంటి వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ల భారత్, గ్రామ నాయకులు ముదాం వేణు,కుండే రాజు,ఎండి జాని, తదితరులు అల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గణపురం చేల్పూర్ గ్రామాలలో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ముస్లింలు 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ముస్లిం లు అలాయి భళాయి చేసుకున్నారు ఈ కార్యక్రమంలో చేల్పూర్ ముస్లిం ప్రెసిడెంట్ ఎండి ఇమామ్. షఫీ. అక్బర్ .మౌలానా. జాహుర్. తదితరులు పాల్గొన్నారు

తాడ్వాయి : తాడ్వాయి మసీదు ఇమామ్ అబ్దుల్ రెహమాన్, కాటాపూర్ మసీద్ ఇమామ్ షేక్ మీరాన్, కుల పెద్ద మనుషులు(సదర్) అక్రమ్ హుస్సేన్, ఎండీ అక్బర్, ముజాఫర్ హుస్సేన్, మొహినుద్దీన్, సయ్యద్ సందాని, సయ్యద్ హుస్సేన్(వహీద్), సాజిద్ ఖాన్, జిలావర్ ఖాన్, మజ్జు,ఫయాజ్, షేక్ ముజాఫర్, రఫీక్, అయూబ్ అధ్వర్యంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం మృతిచెందిన ముస్లింల సమాధుల వద్ద నివాళులు అర్పించారు. అన్నారం పెద్ద చెరువు సమీపంలో ఉన్న ఈద్గా వద్ద మౌలానా ముస్తా క్ అహ్మద్ ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ములుగు జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, ఎంపీపీ గొంది వాణిశ్రీ, వివిధ పార్టీల నాయకులు, మండల అధికారులు, సర్పంచ్‌లు, మండల ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈద్గాల వద్ద ఎస్సై శ్రీకాంత్ రెడ్డి భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

తాడ్వాయి : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని పలువురు నేతలు, సీనియర్ నాయకులు అభిప్రాయప డ్డారు. రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కాటాపూర్ గ్రామంలో ని బెస్త గుంపులో గురువారం రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐరన్ షాప్ సత్యం, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోడి సతీష్, నాయకులు ముత్తినేని లక్ష్మయ్య, దాయ వెంకటేశ్వర్లు, మర్రి నరేష్, అల్లెం సాంబ శివరావు, చిరంజీవి, బీఆర్ఎస్ నాయకుడు సత్యం, నరేష్, ముస్లిం మైనార్టీ నాయకులు మజ్జు, సాజిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండల వ్యాప్తంగా గురువారం ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కబరస్తాన్ లో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు అలింగణం చేసుకొని అలయ్‌బలయ్ తెలుపుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముస్లిం పెద్దలు మహమ్మద్ అక్బర్, రహీం పాషా, అన్వర్, ఉమర్, రాజా సాహెబ్, తాజుద్దీన్, అమీర్ అలీ, ఫారుక్, ఇస్మాయిల్, కమారుద్దీన్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో గురువారం రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని మదీనా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు సోదరులు ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ రాణిభాయి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లిం మతపెద్దరు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటాలు ఉధృతం చేయాలి

రైతు సంఘం జిల్లా నాయకులు తీగల ఆగిరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేయా లని రైతు సంఘం జిల్లా నాయకులు తీగల ఆగిరెడ్డి అన్నారు. గురువారం మండలం కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు గుండు రామస్వామి అధ్యక్షతన సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఆగి రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్క రు వ్యతిరేకించాలన్నారు. 1936లో ఏర్పడిన తమ సంఘం అనునిత్యం రైతు సమస్యల కోసం పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు. భవిష్యత్తులోనూ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరావు, పొదిలి చిట్టిబాబు, గొంది రాజేష్,సోలిపురం రాజు, సూరిపురం సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ములుగులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త మేధావి విద్యావేత్త అని అన్నారు. సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపించి ఒక విద్య విజ్ఞాన మేధావిని తయారుచేసి ఉపాధ్యాయురాలుగా పూలే తీర్చిదిద్దాడన్నారు. మహిళల చదువు, అనాథలు, వితంతువుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వల సంజీవ, సుందర్, సాంబయ్య, రవి, రమేష్, పద్మ తదితరుల పాల్గొన్నారు.

మంథని అసెంబ్లీ కో-ఆర్డినేటర్‌గా ఎర్రవెల్లి విలాస్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

లోకసభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న ఎర్రవెల్లి విలాస్‌రావును నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి తెలిపారు. గురువారం విలాస్‌రావు మాట్లాడుతూ.. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుకు కతజ్ఞతలు తెలిపారు. ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్న పార్లమెంట్ పరిధిలో మంథని నుండి అత్యధిక మెజారిటీ తెచ్చేలా, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుంచి పడి తాళ్లపల్లి సదయ్య గౌడ్ అనే గీతా కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... వృత్తిలో భాగంగా సదయ్య తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు జారీ తాడిచెట్టు పైనుండి కింద పడటంతో కుడికాలు విరిగింది. చికిత్స నిమిత్తం భూపాలపల్లి లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ బాధితున్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం సేఫ్టీ మోకులను అందించాలని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని కోరారు. ఆయన వెంట సాంబయ్య గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ జిల్లాగౌరవ అధ్యక్షులు గడ్డం రామచంద్ర గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రమేష్ గౌడ్, చిట్యాల తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సదానందం గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ట్రెజరర్ మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి కె.వి అశోక్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల పెరుమల్ల తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

వాహన పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

వాహనదారులు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ట్రాక్టర్ వాహనదారులను డ్రైవింగ్ లైసెన్సులు అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ... నిర్ణీత వేగంతోనే గ్రామాలలో ట్రక్టర్లను నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చని అన్నారు. ప్రతి ట్రాక్టర్‌కు ముందు, వెనకాల నెంబర్ ప్లేటుడుండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాక్టర్లకు కూడా రేడియం స్టిక్కర్స్ అతికించారు.

సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మంత్రి సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి సీతక్క పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య



ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయి ని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కషి చిరస్మరణీయమన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

కవితను ఎంపీగా ఆదరించి సమన్వయంతో పనిచేయాలి

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

మైబాద్ టీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కవితను అధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల వరలక్ష్మి నరసింహారావు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు ఎంపీ అభ్యర్థి కవిత జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కి ఏ ఒక్క పథకాన్ని సరిగా అమలు చేయలేని పరిస్థితిలో విఫలమైందన్నారు. కరెంటు కోతలు పెరిగిపోయాయని ఇంకా కెసిఆర్ పెన్షన్నే కొనసాగిస్తున్నారని రైతు బంధుకు మోక్షం లేదని, గృహలక్ష్మి పథకం దిక్కు లేకుండా పోయిందని సత్యవతి రాథోడ్ ఆ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మ



కాన్ని కోల్పోయిందని కార్యకర్తలు కాంగ్రెస్ అసమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని తెలిపారు.

ప్రశ్నించే గొంతుకను ఆదరించండి

ప్రశ్నించే గొంతుకగా మీ ఆడబిడ్డగా తాను మీ ముందుంటానని ఎంపీ అభ్యర్థి కవిత తెలిపారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలన వంద రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. విద్యుత్ సరఫరా లేఖ పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. అదే కేసీఆర్ పాలనలో మరి అప్పు తెచ్చి విద్యుత్‌ను 24 గంటల పాటు గత బీఆర్ఎస్ అందించిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చొరవతోనే జిల్లాల ఏర్పాటు జరిగిందని, పాలన సులభతరం కావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలు మాఫీ అవుతాయని చెప్పిన ప్రభుత్వం కనీసం రూపాయి కూడా మాఫీ చేయలేదు అన్నారు. జిల్లాను అభివృద్ధి చేసిన కేసీఆర్ వెన్నంటే ఉంటానని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించేందుకు ములుగు జిల్లా ప్రజలు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో ఏటూరు నాగారం ఎంపీపీ విజయ, పార్టీ మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, నాయకులు మల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వలియావి, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, పోరిక గోవిందనాయక్, తాటి కృష్ణ మాదారి రామయ్య కోనూరు మహేష్, కాజా పాషా కోనూరు అశోక్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంను కాపాడుకోవడమే జ్యోతి బాపూలేకు ఘన నివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే మహాత్మ జ్యోతి బాపూలేకు ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గురువారం జ్యోతి బాపూలె 197వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయ ఆవరణలో జ్యోతి బాపూలె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... సామాజిక న్యాయం, కుల, మత తారతమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయం అన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానంలో మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యం అన్నారు. అదేగాని జరిగితే దేశ ప్రజలు పీష్వాల రాజ్యం నాటి కాలానికి నెట్టివేయ బడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే జరిగేది ఇదే నన్నారు. ప్రజలు అప్రమత్తం అయ్యి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వి రాజయ్య, ఏ రమేష్, పి శ్రావణ్, శేఖర్, రవికుమార్, రజిత, శారదా, మహేశ్వరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

భూపాలపల్లి టౌన్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 197 జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని శ్రామిక భవనం లో జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మూర్ శ్రీధర్ మాట్లాడుతూ.... జ్యోతిరావు పూలే సామాజిక విప్లవానికి పునాదులేసిన ఉద్యమం నేత మన జ్యోతిరావు పూలే అన్నారు. వేల ఏళ్ల బానిసత్వానికి ప్రజలకి బతుకు బాటను చూపెట్టారాన్నరు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తి దాయకమన్నారు. నాయకులు శ్రావణ్, శారద, కోమల, మల్లేశ్వరి, రజిత, రమా, శేఖర్ పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిద్దాం...

మలుగు : మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు కొనసాగి





ద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే ఆశయాలతో ప్రతి పని చేయాలని ప్రస్తుత ప్రభుత్వాలు విద్య వైద్యాన్ని ఉచితంగా అందించాలని అన్నారు. సీఐటీయూ నాయకులు గుండెబోయిన రవి గౌడ్, నీలాదేవి, కవిత, రమాదేవి,క్రిష్ణ కుమారి, శ్రావ్య, రజిత, ఎం కవిత, ఇందు, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్, తాడిచెర్లలో ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రగన్యుడన్నారు. మాజీ సర్పంచ్ సిద్ది లింగయ్య బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, ప్రజా సంఘాల నాయకుడు అక్కల బాపు యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మంతెన సమ్మయ్య. ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు లాకవత్ సవేందర్, మాజీ ఉపసర్పంచ్ కొండూరు మమత. అడ్డూరి తిరుపతి, ఇందారపు రామయ్య,రమేష్,సాగర్ పాల్గొన్నారు

గణపురం : మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు, కుల సంఘాల నాయకులు, అన్ని ట్రేడ్ యూనియన్, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని మహదేవపూర్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్‌లో, సూరారం గ్రామంలోని గురువారం ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు



సముద్రాలు, తిరుపతి, సూరారంలో తాడిచర్ల దుర్గయ్య ఆధ్వర్యంలో పూలే వేడుకలు జరిగాయి. పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. సూరారం అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జిల్లేల నాగరాజు మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజాబాబు, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, ఏ ప్రకాష్, గుజ్జేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అలుబోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏటీపీలు పాపారావు, రాజేందర్, డీప్యూటీ వార్డెన్ అపర్ణ, ఉపాధ్యాయులు శ్రావణి, శ్రీవాని, రవికిరణ్, అశోక్, దామోదర్, విజయ్, శ్రీధర్, ప్రతిభ, కళ్యాణి, శ్రీనివాస్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

వివరాల్లోకి వెళితే మహాదేవపూర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు చీర్ల సత్యనారాయణ, తాజుద్దీన్ లు తమ ఫోన్ లు బైక్ పై వెళ్ళునప్పుడు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసింది. సిఐఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి వాటిని ట్రేస్ చేసి మళ్లీ పోగొట్టుకున్న వారికి మహాదేవ్ పూర్ ఎస్సై కె ప్రసాద్ ద్వారా గురువారం సాయంత్రం బాధితుడికి అందజేయడం జరిగింది. పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించడంలో టెక్నాలజీ ఉపయోగించిన వుమెన్ కానిస్టేబుల్ సింధుజను ఎస్ఐ అభినందించారు.





బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

వేంకటాపూర్ మండలం లోని కేశవ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల రాంబాబు తండ్రి పచ్చి మట్ల వీరయ్య మతిచెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరామర్శించారు. దే గ్రామానికి చెందిన వేముల చిన్న ఐలయ్య మరణించగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఈనెల 13వ తేదీన శ్రీపాదరావు వర్ధంతి సభ

కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ నజిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హార్‌రావు

ఈనెల 13న(శనివారం) మంథనిలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విస్తతస్థాయి సమావేశం, శ్రీపాద రావు వర్ధంతి సభను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ అభివద్ధి ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీ.శే స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని ఆదిరించేందుకు కార్యకర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాల్లు,యూత్ కాంగ్రెస్,దళిత కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు నాయకపు స్వామి గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. బాధిత కుటుంబానికి గౌడ సంఘం తరపున సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

రంజాన్ శుభాకాంక్షలు : ఏఎస్పీ

నవతెలంగాణ-ఏటూరునాగారం

మండల కేంద్రంలోని తాళ్లగడ్డ వద్ద ఏర్పాటు చేసిన ఈద్గా ప్రదేశంలో ముస్లిం సోదరులందరూ కలిసి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలిం గనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనం తరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్, సీఐ మండల రాజు హాజరై ముస్లింలకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఇచ్చిన స్వీట్‌ను స్వీకరించారు. అందరు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు వలిబాబా, ఉపాధ్యక్షుడు అజ్మత్ ఖాన్, కోశాధికారి సర్కార్, రజాక్, ఎజాజ్, ఆఫ్రోజ్, వలిబాబా, సాధిక్, సిరాజ్, ఆయూబ్, ఖలీల్, హబీ బ్, తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ వ్యాపారుల ఇండ్లపై

పోలీసుల దాడులు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎలాంటి లైసెన్సు లేకుండా అధిక వడ్డీలకు డబ్బులు రుణాలు ఇచ్చి లబ్ధి పొందే వడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసులు దాడులు చేశారు. మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నాగిళ్ల మనోజ్‌కుమార్, మహాదేవపూర్ కు చెందిన వేంనూరి వెంకటరెడ్డి ఇండ్లలో మహాదేవపూర్ సిఐ రాజేష్‌రావు, ఎస్ఐ కే ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ సిఐ రాజేశ్వరావు, ఎస్ఐ కె ప్రసాద్ తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ - ములుగు

ములుగు, భూపాలపల్లి జిల్లాలోని వివిధ పార్టీల నుండి పలువురు ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్వర్యంలో గురువారం సుమారు100 కి పైగా బీజేపీలో చేరారు. వారికి హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్, మాజీ ఎంపీ గరికపాటి మోహనరావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పల కాపాడుకుంటనన్నారు. మరోసారి మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కషాయం జెండా ఎగరవేలన్నారు. పార్టీలో చేరినవారు పల్ల బుచ్చయ్య(రైతుబంధు జిల్లా అధ్యక్షులు ములుగు జిల్లా)అకిరెడ్డి వెంకట రామ్మోహన్ రావు(మాజీ సర్పంచ్ పాలంపేట,రామప్ప పరిరక్షణ అధ్యక్షులు) ఇర్రల్ల ఎల్లయ్య(మాజీ ఎంపీటీసీ), పల్ల బాబు(బీఆర్ఎస్ కన్వీనర్ ఏటూరునాగారం), పాపక శ్రీనివాస్(ఎటిఎంప డైరెక్టర్) పల్ల వెంకటేశ్వర్లు,పూజారి సూర్య నారాయణ, తదితరులు చేరారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారావు,వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరీ రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, వరంగల్ మాజీ బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్



రావు,ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, ములుగు జిల్లా ఇన్‌చార్జి పోలేపల్లి నారోత్తాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి దృశ్యమాలిక



మల్హార్‌రావు మండలంలో...




గణపురం మండలంలో....



మహాదేవపూర్ మండలంలో..

రంజాన్ పండుగ దృశ్యమాలిక



తాడ్వాయి మండలంలో....



గణపురం మండలంలో....



రేగొండ మండలంలో....

నవతెలంగాణ-గణపురం/తాడ్వాయి/రేగొండ/మహాదేవపూర్

గణపురం మండలంలోని గణపురం చేల్పూర్ గ్రామాలలో, అలాగే తాడ్వాయి మండలంలోని మసీదు, కాటాపూర్ మసీద్‌లో, కాటాపూర్ గ్రామం లోని బెస్త గుంపులో, రేగొండ మండల కేంద్రంలోని కబరస్తాన్ లో, మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు సోదరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మహాదేవపూర్ మండలంలో....

బీజేపీలో నన్నపనేని చేరికకు రంగం సిద్ధం..!

- వరంగల్ తూర్పులో ఖాళీ కానున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయన అనుచరులు గులాబీని వీడి బీజేపీ లో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇదే గనుక జరిగితే వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ ఖాళీ అయ్యేపరిస్తి ఉందని బలంగా వాదనలు వినవస్తున్నాయి. పదమూడు ఏళ్ల ఉద్యమ కాలంలో టీఆర్ ఎస్ పార్టీ తరపున ఎంతోమంది ఉద్యమకారులు పాల్గొని, ఉద్యమం లో ఉవ్వేతున ఎగసి పడి సంఘటనలు ఉన్న ప్పటికీ వరంగల్ తూర్పులో తమ ప్రస్తావన బలం గా ఉంది. ఎంతో మంది ఉద్యమకారులను పక్కన బెట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నన్న పనేని మొదటి మేయర్ ,అదేవిధంగా తూర్పు శాసన సభ సభ్యులుగా అవకాశం వెంట వెంటనే అధిష్ఠాన కల్పించింది.కని మొన్నటి అసెంబ్లీ ఎన్ని కల్లో ఘోర పరాజయం పాలయిన నన్నపునేని నరేందర్ గులాబీని వీడి కాషాయం కండువా కప్పు కునేందుకు సిద్ధం ఐయినట్లు సమాచారం.

నన్న పునేని గులాబీని వీడడం వరంగల్ తూర్పు నియో జకవర్గం లో బీఆర్ ఎస్ కు క్యాడర్ లేని పరిస్థితి చోటు చేసుకుంది.రాష్ట్రం లో రోజురోజుకు బీ ఆర్ ఎస్ పరిస్థితి దిగజారుతు న్నందున మాజీ ఎమ్మె ల్యే నన్నపునేని నరేందర్ పార్టీని వీడుతున్నట్లు ప్రచారం సాగు తోంది. కాగ ఈనెల 13 న నన్నపునేని ఐదుగురు గులాబీ కార్పొరేటర్లు, బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులతో కాషాయం తీర్థం పుచ్చుకున్నట్లు తెలుస్తుంది.

ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు









నవతెలంగాణ-హనుమకొండ

పూలే గొప్ప అభ్యుదయవాది, సామాజిక విప్లవ పితామహుడని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను గురువారం బాలసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పులి రజినీకాంత్ అధ్యక్షత నిర్వహించగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులరించిన అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ పూలే ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు విద్యనందించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే కొనియాడారు. వర్ణ వ్యవస్థపై పోరాడిన మహనీయుడని, అంబేద్కర్ వంటి ఎంతో మంది మహనీయులకు స్ఫూర్తి ప్రధాత పూలే అని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించిన గొప్ప సం ఘసంస్కర్త అని తెలిపారు. సామాజిక దురాచారలపై పోరాడిన విప్లవ యోధుడు పూలేఅన్నారు. పూలేజయంతి, వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కెసిఆర్ అధికారికంగా నిర్వహించారని తెలిపారు. పూలే పేరిట వందలాది గురుకుల పాఠశాలలను ప్రారంభించారని వివరించారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్లు సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీ నారాయణ, మేకల బాబు రావు, వేణు, కేశబోయిన శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు సదాంత్, మనోజ్, చందర్, చిన్నా, నాయకులు కేశవరెడ్డి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : అందరివాడు మహాత్మాజ్యోతిరావు పూలే అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బిసిసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన మహాత్మాజ్యోతి రావ్ పూలే 197 వ జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే గొప్ప దార్శనికుడు అని కొనియాడారు, నేటి బడుగు, బలహీన వర్గాల విద్య ఆయన పెట్టినబిక్ష అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తలను ఒక వర్గానికి ఆపాదించటం సరికాదన్నారు. వారి ప్రగతిశీల భావాలు నేటి విద్యాభివృద్ధి కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

బీజేపీని మూడోసారి అధికారంలోకి రాకుండా ఓడించి మహాత్మా జ్యోతిరావుపూలే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని విముక్త చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ కోరారు. సమ్మయ్య నగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే పరపతి సంఘం అధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గులాంగిరీ పుస్తకంలో మనుధర్మ శాస్త్రాన్ని పూలే వ్యతిరేకించాడని, బిసి, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకమైన ధర్మశాస్త్రాల ప్రకారం దేశం నడవాలని బిజెపి ఆర్ఎస్ఎస్ అంటున్నాయని ,పూలే బలివారసులు అధికారంలోకి రావాలని , కులం నిర్మూలన జరగాలని, బ్రాహ్మణాధిక్యతను ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడని అయన గుర్తు చేశాడు. కానీ మతం ముసుగులో బిజెపి బ్రాహ్మణ ఆధిపత్యాన్ని అందరి మీదా రుద్దుతుందని ఆయన విమర్శించారు . పూలేకు నివాళి అర్పించే ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి తన ఓటును వినియోగించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమానికి జిల్లపల్లి సుధాకర్ అధ్యక్షత వహించగా చిట్యాల యక్య , నరేష్, జిలుకర స్వామి, డెంగు దామోదర్, తుల శ్రీనివాస్, డెంగు నగేష్, కర్రెం మహేందర్, తుల శివశంకర్, గూడూరు సురేష్, చిట్యాల భాస్కర్, చిర్ర రాజేష్, గూడూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : గురువారంరోజు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఫార్మసి కళాశాల డీన్ ఆచార్య గాదే సమ్మయ్య పూలే జయంతి సందర్భంగా దూరవిద్య కేంద్రంలోని పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలోని అసమానతలకు అంతరాలను తొలగించాలంటే దేశంలో విద్య ఒక్కటే సరైన మార్గమని పేర్కొన్నారన్నారు. అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు వాడపల్లి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాలమాకులకు కొమురయ్య, పోస్ట్ డాక్టర్ పిట్ట లీలావతి డాక్టర్ మంద వీరస్వామి, డాక్టర్ సురాజ్ కష్ణ, ఎం.అనిల్, డాక్టర్ ఆరూరి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేయులో ...

కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సిలో జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ యువజన ఇంచార్జి ధనసరి సూర్య, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేయు జర్నలిజం హెచ్ ఓడి బిసి సామాజికవేత్త సంగాని మల్లేశ్వర్, ఆదర్శ లా కాలేజీ చైర్మన్ బూర విద్యాసాగర్ గౌడ్, మంద డాక్టర్ మంద వీరస్వామి, టీ.నరేశ్ గౌడ్, చల్ల శ్రీనివాస్, ప్రభాకర్, మార్క కిరణ్, గాంద్ర స్రవంతి, మట్టెడ కుమార్, గణేష్, శ్రవణ్, శివ హతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయం సామాజిక సమానత్వం ...

రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తికి విరుద్ధంగా పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని,కాంగ్రెస్ కు బీసీ ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల ప్రజలు దూరంగా వుండాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు.ఎస్టిఎల్ సి ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఎమ్మెస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొడ్డు దయాకర్ మాదిగ పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం బొచ్చు తిరుపతి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 52శాతం ఉన్న బిసిలకు రెండు ఎంపీ స్థానాలు మాత్రమే ఇచ్చి 4 శాతం జనాబా లేని రెడ్డిలకు 6 ఎంపీ స్థానాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బిసిలకు ద్రోహం చేసిందని అన్నారు. 12శాతం జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మాదిగలను కాంగ్రెస్ పార్టీ అవమానించిం దని అన్నారు. బిసి,ఎస్సీ, ఎస్టీ లకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పలికే అర్హత లేదని అన్నారు. ఒక వైపు పూలే ఆశయాలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తూ మరొకవైపు పూలే గురించి కీర్తిస్తూ మాట్లాడం కాంగ్రెస్ సిగ్గుమాలిన చర్య అనిఅన్నారు. నిజంగా పూలే మీద కాంగ్రెస్ కు గౌరవం ఉంటే సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన లోక్ సభ టికెట్లను పంపిణీ చేయాలని అన్నారు. రేవంత్ పరిపాలనలో తెలంగాణ రెడ్లరాజ్యంగా మారిందని అన్నారు. ఇది సామాజిక సమానత్వానికి బద్ద వ్యతిరేకం అని అన్నారు. పూలే ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చుకొని దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి చదువును అందించాడని అన్నారు.

పూలే వల్లనే నేడు దేశంలొ కోట్లాది మంది అణగారిన వర్గాల బిడ్డలు ఉన్నత చదువులు చదువుకొని ప్రయోజకులు అవుతున్నారని అన్నారు. సామాజిక సమానత్వం, మహిళా విముక్తి, అణగారిన వర్గాల రాజకీయ అధికారం పులే ఆశయాలని అన్నారు. ఆ ఆశయాలను సాధించడానికి ప్రజలు ముందుకు సాగాలని అన్నారు. పూలే ఆశయాలు సాధించడానికి కాంగ్రెస్లో అవగింజంత ఆలోచన కూడా లేదని అన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ లకు వ్యతరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీని లోక్ సభ ఎన్నికల్లో ఓడించడమే పూలేకి నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ కేయూ ఇన్చార్జి వడ్డేపల్లి మధుకర్ మాదిగ కేయూ ఉద్యోగుల సంఘం నాయకులు మంద శ్యామ్ మాదిగ ఎమ్మెస్ఎఫ్ నాయకులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, దుడపాక నరేందర్, మాదిగ ఓదెల, అరిస్టాటి ల్ మాదిగ హరీష్, మాదిగ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ...

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలను ములుగు రోడ్డు జంక్షన్‌లో నిర్వహించగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దపాక ఎల్లయ్య, జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, యాడల రవీందర్, జగపతి, దుర్గ ప్రసాద్, వీరబోయిన తిరుపతి, దరిగి శ్రీనివాస్, రంజితం, హరి శంకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని పులకుర్తిలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలేచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ సంధ్య అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. అయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పేరుక సత్యం, గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు, బొల్లం వేణుగోపాల్, గోవిందు అరుణ దయాకర్, జిల్లెల్ల మురళి మాదిగ, దండు రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీపీలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

శాయంపేట : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి బాలుర గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను గురువారం ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో పూలే దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి పూలే మార్గంలో నడవాలి : కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్

కాశిబుగ్గ : కుల వివక్షత లేని సమసమాజ నిర్మాణానికి మహాత్మ జ్యోతిబా పూలే చూపిన మార్గంలో మనమంతా నడవాల ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను ములుగు రోడ్డు వద్ద గురువారం కేవీపీఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరూరి కుమార్ మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించుకొని అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు. పూలే, అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని సామాజిక న్యాయం కోసం పోరాటాలు కొనసాగించాలన్నారు.

రాజ్యాంగ రిజర్వేషన్ల రక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనకు సామాజిక ఉద్యమాలను నడపాలన్నారు. దళిత గిరిజన బలహీన వర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కుల రహిత, సమ సమాజ నిర్మాణం కోసం, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకునేందుకు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఉసిల్ల కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఇనుముల ఎలీషా, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి ప్రధాత జ్యోతిబాపూలే

వరంగల్ : భావి తరాలకు మహాత్మా జ్యోతిబాపూలే నిత్య స్ఫూర్తి ప్రధాత గా నిలిచారని సమాజానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గురువారం వరంగల్ కొత్తవాడలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి 198వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు .ఈసందర్భంగా వెంకట్రాములు మాట్లాడు తూ వెనుకబడిన వర్గాల కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి పూలేఅన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ లకు మహిళలకు విద్యను నేర్పించడం అత్యంత అవసరమని భావించి అనేక ఇబ్బందులను అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ లక్ష్యాన్ని సాధించేందుకు అంకిత భావంతో కృషి చేసిన సంఘసంస్కర్త పూలే అన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా ,కుల వివక్షకు వ్యతిరేకంగా, స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం ,సామాజిక అసమానతలు తొలగించేందుకు, దీన జనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారు చేసిన కృషి మరువలేనిదన్నారు.

వారందించిన స్ఫూర్తితో సామాజిక న్యా యం కోసం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీలు చైతన్యంతో సంఘటితమై పోరాడాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కానుగంటి మోహన్ రావు, ఆడెపు దేవేందర్ ,లింగబత్తిని శంకర్, హేమ సుందర్ రావు, శివ ,లకుం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కులరక్కసికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయుడు పూలే

నర్సంపేట : నాడు సమాజంలో పేరుకపోయిన కులరక్కసికి వ్యతిరేకంగా ఉద్యమించి మహనీయుడు గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరామ్ పూలే అని టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్‌బాబు అన్నారు.గురువారం వరంగల్ రోడ్డు కూడలిలో మహాత్మ జ్యోతిరామ్ పూలే 197వ జయంతి నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ కులరక్కసి అడ్డుగోడలను కూకటివేళ్లతో కూల్చి మనుషులంతా సమానమని వెలుగెత్తి చాటిన మహెూన్నతుడు జ్యోతిరామ్ పూలే కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు ఉద్యమించిన పూల ఆశయ సాధనకై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపెల్లి బాబు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కొడారి రవి, బాణాల శ్రీనివాస్, మంద ప్రభాకర్, సంకినేని కృష్ణ, చిలపాల బాపబు, వేల్పుల శ్రీనివాస్, ఇస్రం కుమార్, కేశపాక బాబు, రవీందర్, కృపనవీన్, రాజు, రఘు, ప్రవీణ్, రాజేష్, నరేష్, అరుణ్, మధుసాగర్, ఎలిషా, దేవేందర్, కుమార్, ప్రతాప్, మాదాసి శ్రీను, జాకోబు, అనిల్, అశోక్, నాగరాజు, స్వామి, సూరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మూడువేల ఏండ్ల మనువాదం నేటి వెనుకబాటుతనానికి మూల కారణమైందని మనువాదాన్ని మట్టికరిపించే మహెూద్యమాలే మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటిదయాకర్ విచ్చేసి మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనలో పని చేయడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి అని కొనియాడారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్, సురేష్,శేషునాథ తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితం అందరికీ ఆదర్శం

భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న అంటరానితనం, కుల వివక్షత, సాంఘిక దురాచారాలపై,మహిళల సమస్యల పట్ల నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి మండల కేంద్రంలో అన్నారు. కల్లెడ, చింతనెక్కొండ,గోపనపల్లి గ్రామాల్లో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పలువురు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి బోట్లమహేంద్ర, పిన్నింటి అనిల్ రావు, బొట్ల భాస్కర్, జూలపల్లి సురేందర్ రావు, నరకుడు రవీందర్, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, గటిక మల్లయ్య, గటిక స్వామి,యాలాద్రీ,వెంకట నర్సు,నరసింహులు, జన్ను నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగెం : అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని జ్యోతిరావు పూలే మండల కార్యదర్శి కోడూరు వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహంకాళి యాదగిరి, శరత్ బాబు, ఏపీ ఆర్, మునుకుంట్ల చంద్రశేఖర్, నాగార్జున శర్మ, నల్ల తీగల రవి, బొజ్జ సురేష్, సునీల్, రవి, రాజశేఖర్, రాజు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు స్త్రీ విద్య మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఎంసీపీఐ మండల నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి జన్ను రమేష్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్ , శ్రీను, స్రవంతి, భవాని, సాంబయ్య, కలమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు ఎంతగానో కృషి చేసిన ఘనుడు జ్యోతి రావు పూలే అని మండల యూత్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్ కొనియాడారు. మండలంలోని మనగుండలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను కల్పించడానికి చాలా కష్టపడ్డారని అన్నారు. యువత జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందికొండ రాజ్ కుమార్, మాదాసి రాంబాబు, కొమ్ము పవన్ కళ్యాణ్, ఛాపర్తి కనకయ్య, తప్పరి నరసయ్య, కాగిత అఖిల్, బండ రాకేష్, రాజేంద్రప్రసాద్, మూగల రాజు, మూగల రాకేష్, నాగరం శివ తదితరులు పాల్గొన్నారు.



















